గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిస్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 332 * హైదరాబాదు 19—12—1963 గురువారం * 4 పేజీలు 7 నయాపైసలు

ప్రపంచాహార సంస్థ నుండి దక్షిణాఫ్రికా ఉపసంహరణ

ప్రిటోరియా, డిసెంబరు 18

ఐక్యరాజ్యసమితి ప్రపంచాహార సంస్థనుండి దక్షిణాఫ్రికా వైదొలగింది. ప్రపంచాహార సంస్థ ప్రాంతీయ సమావేశాలకు దక్షిణాఫ్రికాను హాజరు కానియరాదని ఇటీవల కావించబడిన తీర్మానాన తరు దక్షిణాఫ్రికా తానే ఎఫ్.ఏ.ఓ., సభ్యత్వంనుండి ఉపసంహరించుకొంటున్నట్లు రోంలోని రాయబార కార్యాలయంద్వారా ఎఫ్.ఏ.ఓ. డైరెక్టరు జనరల్‌కు సర్క్యులరు పంపినట్లు విదేశాంగమంత్రి ఎర్రోలో ప్రకటించాడు.

రాష్ట్ర నాయకత్వం శ్రీ బ్రహ్మానందరెడ్డికి అప్పగింత

ముఖ్యమంత్రిశ్రీసంజీవరెడ్డినిర్ణయం

డా॥ జీవరాజ్ మెహతా

హైకమీషనర్ పదవి స్వీకారానికయి లండన్ చేరిక

లండన్, డిసెం 18

లండన్‌లో భారతహైకమీషనర్‌గా నియమింపబడిన డా॥ జీవరాజ్ ఎన్. మెహతా భార్య శ్రీమతి హన్సా మెహతాతో పాటు ఈవేళ లండన్ చేరారు. కాక్కాలిక హైకమీషనర్ శ్రీ కేవల్ సింగ్ స్వాగతం చెప్పారు. వందలాది లండన్ భారతీయులుకూడా విమానాశ్రయానికి వచ్చి డా॥ జీవరాజ్‌కు స్వాగత మిచ్చారు.

నైరోబిలోని పోర్చుగీస్ కాన్సులేట్

మూసివేయాల్సిందిగా ఆదేశం

నైరోబి, డిసెంబరు 18

నైరోబిలోని పోర్చుగీసు కాన్సులేటును మూసివేసి వారం దినాల్లోగా కెన్యా విడిచి వెళ్ళిపోవాల్సిందిగా పోర్చుగీసు కాన్సల్‌కు కెన్యాప్రధాని జొమోకెన్యాటా ఆదేశం ఇచ్చాడు.

అమెరికా రక్షణ మంత్రి విమానప్రమాదము

ప్యారిస్, డిసెం 18

అమెరికా రక్షణమంత్రి రాబర్టు మెక్నమారా ఆతని అధికార బృందం పైగాన్‌కు ప్రయాణమైనప్పుడు ఈవేళ ఆయన ప్రయాణంచేసే విమానపు నాల్గు టైర్లు ఒక్కసారి పేలిపోయి ప్రమాదం సంభవించింది. ఆయనగాని మరెవ్వరుగాని గాయపడలేదు.

జి. డి. ఏ. తప్ప అన్నిశాఖలూ ఇతరమంత్రులకు పంపిణీ: నేడో రేపో అధికారప్రకటన

మద్రాసు, డిసెంబరు 18

ఆంధ్రప్రదేశ్ శాసనసభా నాయకపదవి నుండి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి వైదొలుగుతున్నారు. నాయకపదవిని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేపడుతున్నారు. ఇందుకు సంబంధించిన కాగితాలన్నీ తయారై సంతకాలు జరిగాయనీ ఒకటి రెండుదినాలలో అధికార ప్రకటన వెలువడగలదనీ తెలుస్తున్నది. ఈ నిర్ణయాలను గురించి శ్రీ సంజీవరెడ్డి నేడు మద్రాసులో విలేఖరులతో ముచ్చటిస్తూ వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ నాయకత్వాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డికి అప్పగించుతూ పత్రికాలన్నింటి మీదా సంతకాలు చేసి శ్రీ సంజీవరెడ్డి ఈవేళనే మద్రాసు వచ్చారు. ఇక్కడ నుండి రేపాయన తిరుపతి వెళ్ళి తిరిగి మద్రాసు వచ్చి శుక్రవారము నాడు హైదరాబాదు వెళ్లుతారు

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర ప్రజలతో సన్నిహితపరిచయం, సంబంధం ఉంచుకోడానికి ఉద్దేశిస్తూ తీసుకొంటున్న నిర్ణయాలలో నాయకత్వాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డికి అప్పగించడం ప్రధానమైనది. ఇంతకుముందే ఆయన తనకున్న శాఖలన్నింటినీ ఇతర మంత్రులకు పంచి ఇవ్వాలని నిర్ణయించుకొన్నట్లు వార్తలు వెల్వడినవి. ఈవేళ విలేఖరులతో ముచ్చటిస్తూ శ్రీ సంజీవరెడ్డి ఒక్క జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ తప్ప మిగిలిన శాఖలన్నీ తాను వదులుకొంటున్నట్లు చెప్పారు. డిసెంబరు 29, 30 తేదీలలో త్రివేండ్రంలో జరుగవలసి ఉన్న జోనల్ కౌన్సిల్ సమావేశం జనవరి 20, 21 తేదీలకు వాయిదా పడిందనీ కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారనీ కూడా శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

ధాన్య సేకరణకు లెవీ పద్ధతి వివరాలు

ఈవేళ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వచ్చేయేడు ధాన్య సేకరణకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టదలిచిన లెవీ పద్ధతి వివరాలను కూడా విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు. ఈ పద్ధతిపై కేంద్ర నిల్వల నిమిత్తము 2న్నర లక్షల టన్నుల బియ్యాన్ని ఆంధ్రప్రదేశ్‌లో సేకరించాలి. లెవీని రైతులనుండి కాక మధ్యవర్తులనుండి వసూలు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ యేడాది కేంద్రనిల్వల కోసం సేకరించాల్సి ఉన్న 2 లక్షల టన్నుల బియ్యానికి గాను ఇప్పటికి లక్షా 80 వేల టన్నులదాకా సేకరించబడినట్లు శ్రీ సంజీవరెడ్డి అన్నారు

వచ్చేనెల నెల్లూరు జిల్లాలోపంటల కోత పూర్తి అయిన తర్వాత నెల్లూరు జిల్లానుండి మద్రాసుకు బియ్యం రవాణాపై పెట్టిన నిషేధం తొలగించ ఒడుతుందనికూడా శ్రీ సంజీవరెడ్డి ఇక్కడ తెలియజేశారు.

"మత, ప్రాంతీయ తత్వం కూడదు"

ఐ. ఎ. ఎస్. ఉద్యోగులకు ప్రధాని హితవు

న్యూఢిల్లీ, డిసెం 18

తమ కర్తవ్య నిర్వహణలో కులమత, ప్రాంతీయ సంకుచిత తత్వాలకు లోను కావద్దని అధికారులను శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

ఐ.ఎ.ఎస్. ప్రొబేషనర్స్ సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూనిన్న ఈ విషయం పేర్కొన్నారు. దేశంలో చెలరేగిన భాషావివాదాన్ని ప్రస్తావించి వివిధ రాష్ట్రాలలో రోజురోజుకు ప్రాంతీయ భాషలు అధికార భాషాస్థానాన్ని ఆక్రమించటం పెరిగిపోతున్నదనీ, అందువలన ఇంగ్లీషు-ప్రాంతీయభాషల మధ్యనే వాస్తవంగా సమస్య ఉత్పన్నమైనదనీ శ్రీ నెహ్రూ అన్నారు. అందువలన ఐ. ఏ. ఎస్. అధికారులు ఏ ప్రాంతంలో నియమింపబడితే అక్కడి భాషను నేర్చుకుంటే సమర్థవంతంగా పరిపాలనను నిర్వహింపగలరని ప్రధాని ఉద్బోధించారు.

అవినీతి నిర్మూలన

అవినీతిని గురించి ఎక్కువగా వినిపిస్తున్నదనీ, దీనిని రూపుమాపటానికి పెద్ద ఎత్తున చర్యలు తలపెట్టబడినవనీ, ఈ కార్యసాధనలో అధికారులంతా నిరంతర సంపూర్ణ సహకారం ఇవ్వాలనీ శ్రీ నెహ్రూ కోరారు.

ప్రభుత్వ సిద్ధాంతాలు ఎంత మంచివైనా అవి సక్రమంగా అమలుజరుగకపోతే ప్రయోజనంలేదనీ, దానికి అధికారులు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలనీ ప్రధాని ఉద్బోధించారు.

పరిపాలనలో మార్పు

స్వాతంత్ర్యం రాకపూర్వం పన్ను వసూలుపైనే ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ చూపేదనీ, ఆ రోజులలో అభివృద్ధి కార్యక్రమాల సమస్యేలేదనీ, ఇప్పుడు అలాకాక దేశాభివృద్ధికై మనం భారీ పరిశ్రమలు, బ్రహ్మాండమైన ఆనకట్టల నిర్మాణంలో నిమగ్నులమై ఉన్నందున పూర్వం పరిపాలనాధికారులు అనుభవించిన గౌరవం ఇప్పుడు శాస్త్ర, సాంకేతిక నిపుణులకు లభిస్తున్నదని ప్రధాని తెలియజేశారు.

ఆసించినంతగా ప్రణాళికా ధ్యేయాన్ని సాధించ లేకపోవడానికి కారణం వ్యవసాయ ఉత్పత్తి రంగంలోనే కొంతవరకు విఫలులమైనామని శ్రీ నెహ్రూ అన్నారు.

ఉద్యోగుల ధ్యేయం

సర్వమానవులు సుఖసౌభాగ్యాలతో జీవించే సమాజ నిర్మాణమే ఉద్యోగులు ధ్యేయంగా పెట్టుకొనాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు. సామ్యవాద సమాజ స్థాపన ధ్యేయంగా మనది "మిక్స్‌డ్ ఎకానమీ" అయినప్పటికీ ప్రభుత్వ రంగంపై ఎక్కువ శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు.

దేశంలో కొన్ని పరిశ్రమలు, కర్మాగారాలు జాతీయం చేయడంతోనే సామ్యవాద సమాజ స్థాపన జరిగిపోదనీ, అందుకు అనుగుణంగా, పూర్తిగా ప్రజల మనః ప్రవృత్తిలోనే మార్పు రావాలనీ శ్రీ నెహ్రూ వివరించారు.

రైతు దృక్పథంలో మార్పు

"వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టగానే లాభంలేదు. రైతుల దృక్పథంలో కూడా మార్పు తేవాలి. వారు ఆధునిక పద్ధతులను పరికరాలను ఉపయోగించేట్టు చూడాలి, యు. పి. బీహార్ రాష్ట్రాలలో రైతులు వంద సంవత్సరాల క్రితం ఉపయోగించిన వ్యవసాయ పరికరాలనే ఇప్పుడూ వాడుతున్నారని నెహ్రూ అన్నారు.

సాంఘిక, ఆర్థిక విప్లవం

స్వాతంత్ర్యసమరంలో కేవలం రాజకీయ విప్లవమే వచ్చినది కానీ, ఆర్థిక సాంఘిక విప్లవంరాలేదు ఆ విప్లవం తేవడానికే ప్రజలు కృషిచేయాలి. తమ అవసరాలను గుర్తించేటంతగా పంచాయత్‌రాజ్ ప్రజలను మేల్కొలిపింది. ప్రణాళికవివరాలు తెలియనప్పటికీ ప్రణాళిక అంటే ఏమిటో ప్రజలు బాగా తెలుసుకున్నారని ప్రధాని అన్నారు.

మంత్రిత్వం పదులు కోడానికి శ్రీ కమలాపతి త్రిపాఠీ సుముఖత

ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు పదవిలో కొనసాగడానికి తలంపు

లక్నో, డిసెం 18

ఉత్తరప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ తాను రాజీనామా చేస్తూ లేఖను కాంగ్రెసు కార్యదర్శి శ్రీ బన్నాధరావు చంద్రకికి పంపారని తెలుస్తున్నది. త్వరలో తనను మంత్రిపదవి నుండి ముఖ్యమంత్రి విడుదల చేసేట్లు చేయవలసిందిగా కూడా శ్రీ త్రిపాఠీ కోరారట.

శ్రీత్రిపాఠీయు.పి ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా కూడా ఉంటున్నందున మంత్రిత్వమో ఉపాధ్యక్షుడో ఎదోఒకటి నిర్వహించాలని ఎ.ఐ.సి.సి. నుండి లేఖవచ్చింది. అందుకు జవాబుగా శ్రీ త్రిపాఠీ మంత్రిత్వం వదులుకోదలిచారు.

పి.సి.సి. ఉపాధ్యక్షుడయిన వ్యక్తి మంత్రిగా ఉండడం సదాయంగానే ఉందనీ అది విరుద్ధమేమీ కాదనీ శ్రీ త్రిపాఠీ పేర్కొంటూ అందుకు శ్రీ సి. బి. గుప్తను ఉదాహరించినట్లు తెలుస్తున్నది.

డా॥ పి. కె. బెనర్జీ

హాంగ్‌కాంగ్, డిసెం 18

ఇటీవలి వరకూ పెకింగ్‌లో భారత ఛార్జిడి అఫేర్స్‌గా పనిచేసిన డా. పి. కె. బెనర్జీ స్వదేశంవెళ్తూ కాంటన్ నుండి రైలులో ఇక్కడికి చేరారు. డా॥ బెనర్జీ స్వల్పకాలంఢిల్లీలోఉండి అక్కడి నుండి వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయంలో మంత్రి పదవిని స్వీకరించడానికి వెళ్తారు.

జాతీయ ప్రాజెక్టుగా నాగార్జున సాగర్

శ్రీసంజీవరెడ్డి సూచన కేంద్రపరిశీలనలోఉన్నట్లు

డా॥ కె.ఎల్.రావు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 18

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సూచన మేరకు నాగార్జున సాగరు ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా పరిగణించాలా లేక పూర్తిగా ఖర్చు కేంద్రం భరించాలాఅన్న అంశం కేంద్ర పరిశీలనలో ఉన్నట్లు ఇరిగేషన్ మంత్రి డా॥ కె. ఎల్. రావు తెలిపారు.

ఈవేళ రాజ్యసభలో శ్రీ రామారెడ్డి వేసినప్రశ్నకువ్రాతపూర్వకంగా జవాబిస్తూ ఆయన పై సంగతి వెల్లడించారు.

దేశంలోని వివిధ మైనరు ఇరిగేషన్ పథకాలు, మధ్యతరహా నీటిపారుదల పథకాలక్రింద సదుపాయం పొందకుండా ఉన్నభూమి యింకా 22.57 లక్షల ఎకరాలు [మార్చి ఆఖరుకు] ఉన్నట్లుకూడా ఒక ప్రశ్నకు జవాబిస్తూ డా॥ కె. ఎల్. రావు అన్నారు.

వివరాలు ఇవి:

బిహార్ 171వేల ఎకరాలు, గుజరాత్ 499వేలఎకరాలు, మధ్యప్రదేశ్ 20 వేల ఎకరాలు, మహారాష్ట్ర 87 వేల ఎకరాలు, మైసూరు 181వేల ఎకరాలు, ఒరిస్సా 78 వేల ఎకరాలు, పంజాబు 627 వేల ఎకరాలు, రాజస్థాన్ 82వేల ఎకరాలు, యు. పి. 269 వేల ఎకరాలు, పశ్చిమ బెంగాల్ 848 వేల ఎకరాలు.

కృశ్చేవు-జాన్సన్ సమావేశం

వాషింగ్టన్, డిసెం 18

అమెరికా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ నేడు తొలిపారిగా విలేఖరుల గోష్ఠి ఇరిపాడు.

ప్రయోజనకరంగా పరిణమించి నిర్దిష్టఫలితాలను సాధించగలదనితాను విశ్వసించినపిమ్మటవెటనేతానురష్యా ప్రధాని కృశ్చేవీను కలిసి చర్చలు జరుపగలనని జాన్సన్ నేడు ఈగోష్ఠిలో తెలిపాడు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్

తిరిగి మహారాష్ట్ర గవర్నరుగా ప్రమాణ స్వీకారం

బొంబాయి, డిసెం 18

ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో భారతప్రతినిధివర్గం నాయకురాలుగా వ్యవహరించి వచ్చిన శ్రీమతి విజయలక్ష్మిపండిట్ తిరిగి మహారాష్ట్ర గవర్నరుగా ఈ ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ వై. ఎస్. తాంబే దీనికి ఆధ్వర్యం వహించారు.

గోవా తొలి ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు

పాంజిం, డిసెం 18

గోవా నాయకత్వానికి ఎన్నికైన మసారాష్ట్రవాది గోమంతక పార్టీ అధ్యక్షుడు శ్రీ దయానంద బాందోస్కర్ తొలి గోవా ప్రభుత్వ నిర్మాణ సందర్భంలో తన మంత్రివర్గంలో మరో ఇరువురి పేర్లను నిర్ణయించుకొని లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ నవదేవ్‌కు నేడు అందజేశారు. వారిపేర్లు: ఆంటోనీ ఫెర్నాండెజ్, విఠల్ సుబ్రాయకర్మాలి.

గోవా ప్రభుత్వం శుక్రవారంనాడు ప్రమాణ స్వీకారం కావిస్తున్నది.

గోవా ప్రభుత్వానికి ప్రారంభోత్సవం జరిపేందుకు కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విదేశాంగ శాఖ ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్‌లతో కలిసి ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ నేడే ప్రత్యేక విమానంలో పాంజింకు చేరుతున్నారు.

జనరల్ టేలర్ తూర్పు సరిహద్దుల్లో పర్యటన

న్యూఢిల్లీ, డిసెం 18

అమెరికా సేనాధ్యక్షులమండలి అధ్యక్షుడు జనరల్ మాక్స్‌వెల్ టేలర్ ఈ వేళ భారతదేశపు తూర్పు రంగంలో పరిశీలన పర్యటన జరిపి వచ్చాడు

ఆయనవెంట విమానంలో భారత సర్వసేనాని జనరల్ చౌధరి, అమెరికా రాయబారి కెస్టర్ బౌల్స్‌కూడా వెళ్ళారు.

మూడు రోజుల ఢిల్లీ మకాంపూర్తి చేసుకొని రేపు జనరల్ టేలర్ కరాచీ వెళ్ళుతాడు.

(హిందూ మహాసముద్ర ప్రాంతానికి అమెరికా సప్తమ నౌకాదళం విస్తరించబడే విషయాన్ని గురించి రేపు కరాచీలో ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ జనరల్ టేలర్‌తో చర్చిస్తాడని పాక్ విదేశాంగ మంత్రి భుటోనేడొక ప్రకటన చేశాడు.)

ఉస్మానియా బి.ఇ. (4-8)

సివిల్ ఎలక్ట్రికల్, మెకానికల్ పరీక్షలు

బి.ఇ (8-4) (4-4) సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, టెలికమ్యూనికేషన్ పరీక్షలు, బి.ఇ (8-5) సివిల్ మెకానికల్, ఎలక్ట్రికల్, టెలికమ్యూనికేషన్, మైనింగ్ పరీక్షల ఫలితాలు శుక్రవారం పత్రికల్లో వెలువడుతాయి.

మధిర తాలుకా ప్రాజెక్టులకోసం 32 లక్షలు మంజూరు

మధిర, ఇల్లెందు, గార్ల నీటి సరఫరా పథకాలకు 17 లక్షలు కేటాయింపు

ఖమ్మం, డిసెం 18

ఖమ్మంజిల్లా మధిర తాలూకాలో మొత్తం 32.41 లక్షల వ్యయంతో 5 ప్రాజెక్టుల నిర్మాణానికయి 64-65 సంవత్సరానికి తెలంగాణా ప్రాంతీయ సంఘం నుండి ధనం మంజూరయినట్లు జిల్లాపరిషదధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ఈ వేళ తెలియజేశారు.

మధిర తాలూకాలో ఈ ప్రణాళికక్రింద మంజూరయిన వచ్చే సంవత్సరానికి ధనం కేటాయించబడిన ప్రాజెక్టులు ఇవి:

పాలవాగు ప్రాజెక్టు 4.65 లక్షలు, కట్టలేరు ఆనకట్ట 8.96 లక్షలు, చింతలచెరువు 7.42 లక్షలు, మాటూరు ఆనకట్ట 1.8 లక్షలు, లక్ష్మీపురం ఆనకట్ట 9.57 లక్షలు.

ఇవికాక ఇల్లెందు తాలూకాలో అల్లివాగు, జేతంపూడి ప్రాజెక్టులకూడా మంజూరయినట్లు శ్రీ వెంగళరావు చెప్పారు.

అశ్వారావుపేటనుండి బూర్గుంపాడు దమ్మపేటనుండి పాల్వంచ, యేటూరు నాగారంనుండి బూర్గుంపాడు, రెబ్బవరనుండి గన్నవరం, సీతిపురం రోడ్ల నిర్మాణానికి 22 లక్షలు మంజూరయ్యాయి. ఖమ్మంలో లెవెల్ క్రాసింగ్‌వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కూడా మంజూరీ జరిగినట్లు శ్రీ వెంగళరావు వెల్లడించారు

తెలంగాణప్రాంతీయసంఘ సమావేశం శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షతన ఖమ్మంలో సమావేశమై వచ్చే యేడు ఖమ్మం జిల్లాలో గ్రామాలందు రోడ్ల నిర్మాణానికి మెటలింగ్‌కు 30 లక్షలు మంజూరుచేస్తూ నిర్ణయించింది

మధిర వాటర్ వర్క్సు పథకానికై 4 లక్షలు, ఇల్లెందు నీటి పథకానికి 8 లక్షలు. గార్ల నీటి సరఫరా పథకానికిగాను 5 లక్షలు కూడా మంజూరయ్యాయి. ఖమ్మం జిల్లాలో మాధ్యమిక పాఠశాల భవనాల నిర్మాణం కోసం 2న్నర లక్షలు, ప్రాథమిక పాఠశాలా భవనాలకోసం మరో 2న్నర లక్షలూ కూడా కేటాయించారు.

మధిరలో గ్రామలక్ష్మి శిక్షణ కేంద్రం ఒకటి నిర్వహించబడింది. దానికి శాసనసభ్యుడు శ్రీ డి. వెంకయ్య ప్రారంభోత్సవం జరిపారు. సమితి అధ్యక్షులు యోగ్యతాపత్రాల వితరణ కావించారు.

రెల్వే అకౌంటెంట్ బర్తరఫ్

న్యూఢిల్లీ, డిసెంబరు 18

కటక్‌లో ఆగ్నేయరైల్వేకు చెందిన జిల్లా ఇంజినీర్ ఆఫీసులో అకౌంటెంటును అతనిపైన జరిపిన ఒకదర్యాప్తు ఫలితముగా పదవినుంచి తొలగించారు.

ఆ ఉద్యోగి ఆస్తిపాస్తులు అతనికి వచ్చేఆదాయానికి మించి వున్నాయనీ, అంతఆస్తి ఎలాలభించిందీ ఆయన సంతృప్తికరంగా వివరీకరించలేక పోయాడనీ. కేంద్ర నేరపరిశోధన శాఖ పూరీ విభాగంవారు జరిపిన విచారణ వలన తెలిసింది.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం పొడిగింపు బిల్లు

విమర్శలకు నేడే శ్రీ నందా జవాబు ప్రసంగం

న్యూఢిల్లీ, డిసెం 18

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని మరో మూడేళ్ళపాటు పొడిగిస్తూ లోక సభలో హోం మంత్రి శ్రీ నందా ప్రవేశపెట్టిన బిల్లుపై నిన్న, నేడు తీవ్రంగా చర్చలు తర్జన భర్జనలూ సాగాయి. స్వతంత్ర, కమ్యూనిస్టు, జనసంఘ, సోషలిస్టు పార్టీవారు బిల్లును ప్రతిఘటించారు.

రేపు హోం మంత్రి శ్రీ నందా చర్చలకు జవాబు ప్రసంగం కావిస్తారు.

రక్షిత కౌలుదార్లను తొలగించి నందుకు నిరాహార దీక్ష

(గోలకొండ పత్రిక విలేఖరి)

జోగిపేట, డిసెం 18

జోగిపేటలో బస్సుస్టేజి సమీపమున ఉన్న గాంధీ పార్కులో నారాయణఖేడ్ తాలూకాలో చాప్టా గ్రామానికి చెందిన శ్రీ పి. హన్మంతరావు అను నాయన ఈనెల 16వ తేదీనుండి నిరాహార దీక్ష ప్రారంభించారని తెలుస్తున్నది.

చాప్టాగ్రామంలోని ఒక భూస్వామి అనేక సంవత్సరాలనుండి కాస్తు చేయుచున్న శ్రీలాలుగౌండ, శ్రీ నాగౌండ అను రక్షిత కౌలుదార్లను తొలగించి సుమారు. 24 ఎకరాల భూమి ని ఆ గ్రామ సర్పంచుకు విక్రయించినట్లు పేర్కొనబడుతున్నది. ఇదుకు నిరసనగా శ్రీ హన్మంతరావు నిరాహార దీక్ష పూనారని తెలుస్తున్నది. గ్రామ సర్పంచు తనకు భూస్వామి విక్రయించిన రక్షిత కౌలుదార్లను బలవంతంతో తొలగించినారనీ వారు ఈసంఘటనపై అధికారులకు తెలుపుకోగా యింతవరకు ఎలాటి చర్యలూ తైకొనబడలేదనీ కూడా తెలుస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రికి రెవిన్యూ శాఖకు మెదకుజిల్లా కలెక్టరుకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జాగరెడ్డికి శాసనసభ్యులు శ్రీ రామచంద్రరావుకు ఈవిషయం తెలుపబడినా ఎట్టిచర్యలూ తీసుకోబడనందున శ్రీ హన్మంతరావు ఈ నిరాహార దీక్షకు పూనుకున్నారట.

నారాయణఖేడులో శాంతిభద్రతలు, రక్షణ లోపించ గలదనే సందేహంతో తాను జోగిపేటలో నిరాహార దీక్షకు పూనుకుంటున్నట్లాయన చెప్పారు. జోగిపేట పోలీసులు తగు బందోబస్తు చేశారు.

ముఖ్యమంత్రి డా॥ ఎస్. సంజీవరెడ్డి డిసెంబరు 28వ తేదీన విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ వెళ్తారు. జనవరి మొదటి వారాన హైదరాబాద్‌కు తిరిగి వస్తారు

క్రెమ్లిన్ వద్ద ఆఫ్రికా విద్యార్థుల ప్రదర్శనలు

ఒక ఘానా విద్యార్థిని ఒకరష్యన్ హత్యచేశాడని ఆరోపణ

మాస్కో, డిసెంబర్ 18

ఘానాకు చెందిన ఒక వైద్య విద్యార్థిని ఒకరష్యన్ హత్య చేశాడని పేర్కొంటూ క్రెమ్లిన్ భవనానికి ఈవేళ 600 మంది ఆఫ్రికన్ విద్యార్థులు ఊరేగింపుగా వెళ్ళగా రష్యన్ పోలీసులు అటకాయించిన పరిస్థితిలో రెండుసార్లు ఘర్షణలు జరిగాయి.

ఘానా విద్యార్థి గత శుక్రవారం నాడు కాలినిన్ అను నగరంలో చనిపోయాడు. ఆఫ్రికన్ విద్యార్థులు ఆ చనిపోయిన వ్యక్తి చిత్రాన్ని, ప్లకార్డులను ధరించి విషాదంగా వాద్యాలు వాయిస్తూ పోలీసులను తోసుకొనివెళ్ళి రెడ్ స్క్వేర్‌లో కృశ్చేవ్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

మరో 200 మంది ఆఫ్రికన్ విద్యార్థుల జట్టు ఒకటి ఒ పిటిషన్ తయారు చేసుకు తెచ్చింది.

క్రెమ్లిన్‌లో అప్పుడు సుప్రీం సోవియట్ సమావేశం జరుగుతున్నది. మాస్కోలో మరో ప్రాంతంలోని కార్యాలయంలో ఉన్న రష్యా ఉన్నత విద్యాశాఖ మంత్రిని కలియడానికి 10 మంది ప్రతినిధివర్గాన్ని పంపవలసిందిగా ఒక రష్యా అధికారి క్రెమ్లిన్ భవనం వెలుపలికి వచ్చి ఆఫ్రికా విద్యార్థులకు తెలిపాడు.

"మేముకూడా మానవులమే జంతువులంకాము" అనీ, "విచక్షణనుభరించడం కన్న ఆఫ్రికన్‌లు మృత్యువునే కోరుతారు" అనీ ఆ విద్యార్థులు నినాదాలు చేశారు.

ఈ విద్యార్థులు ఘానా రాయబార కార్యాలయం ముందుకూడా ప్రదర్శనలు జరిపి అక్కడ నుండి క్రెమ్లిన్ భవనం వైపు వచ్చారు. పోలీసులు వారిని అటకాయించగా ఘర్షణ జరిగింది. చివరకుపోలీసులసంఖ్యతక్కువై పోయినందున ఆఫ్రికా విద్యార్థులు ముందుకు సాగిపోగలిగారు.

ఆఫ్రికన్ విద్యార్థులు రష్యాఉన్నత విద్యాసంస్థకు అందజేసిన మెమోరాండంలోని అంశాలు ఇవి:

సయీద్ అడ్డో అను 24 సంవత్సరాల ఆఫ్రికన్ వైద్య విద్యార్థి వచ్చే శనివారంనాడు ఒక రష్యన్ కన్యను వివాహమాడడానికి నిర్ణయించుకున్నాడు. ఆమె గర్భవతిగా కూడా ఉంది. ఈవర్ణాంతర వివాహానికి రష్యన్ కన్య తలిదండ్రులు వ్యతిరేకించినపరిస్థితుల్లో ఈ హత్య జరిగినట్లు ఆరోపించబడింది.

ఆలిండియాసర్వీసు పరీక్షలు

పర్సనాల్టి టెస్టుమార్కుల పరిమితుల తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెం 18

ఐ. ఎ. ఎస్. తదితర ఆలిండియా సర్వీసు పరీక్షలలో పర్సనాల్టీ టెస్టుకు నిర్ణీతమైన గరిష్ఠ మార్కుల సంఖ్యను తగ్గిస్తూ కేంద్ర నిర్ణయించినట్లు ఈవేళ లోకసభలో ఒక ప్రశ్నకు జవాబుగా హోంమంత్రి శ్రీ నందా చెప్పారు.

ఐ. ఎ. ఎస్. పరీక్షలో పర్సనాల్టీ టెస్టు మార్కుల పరిమితి 400 నుండి 300 కు; ఐ. పి. ఎస్. పరీక్షలో 300 నుండి 200 కు, ఒకటి రెండు తరగతుల కేంద్ర సర్వీసులకు గాను 300 నుండి 200 కు తగ్గించబడ్డాయి.

సింహళ కమ్యూనిస్టు పార్టీలోని చైనా-రష్యావర్గాల మధ్య కలహం

కొలంబో, డిసెం 18

కమ్యూనిస్టుల నిర్వహణలో ఉన్న సింహళ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్‌కు చెందిన చైనా వర్గంవారు రష్యావర్గం వారు ఈవేళ కలహించుకోగా పలువురు గాయపడ్డారు.

ఈ కలహంవల్ల ఒక కారు కూడా ధ్వంసం చేయబడింది.

ఫెడరేషన్ వార్షిక సమావేశం ప్రణాళికాబద్ధమైన వైఖరికి అనుగుణంగా పర్వాటు కాలేదని ఆక్షేపిస్తూ రష్యా వర్గానికి చెందిన ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం. జి. మెండిస్ తన అనుచరులతో పాటు సమావేశంనుండి వాకౌట్ జరిపిన అనంతరం కలహం సంభవించింది. మెండిస్ బృందంవారు పిమ్మట కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశమై చైనా వర్గాన్ని నిరసిస్తూ తీర్మానించి ఫెడరేషన్ వారికి సమావేశం ఫిబ్రవరిలో జరుపాలని నిర్ణయించారు.

ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎస్. షణ్ముగదాసన్ చైనావర్గం వ్యక్తి. అతడి టీవలే కమ్యూనిస్టు పార్టీనుండి బహిష్కరింపబడ్డాడు.

చైనీయుల భారత వ్యతిరేక ప్రచారం

ఖండించడానికి ప్రభుత్వ చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబరు 18

సరిహద్దు ప్రాంతాలలో చైనాసాగిస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించడానికి ఆలిండియా రేడియో తీసుకున్న వివిధ చర్యలను కేంద్ర సమాచార రేడియో శాఖామంత్రి శ్రీ సత్యనారాయణ్ సిన్హా ఈమధ్య లోకసభలో వివరించారు.

అందులో ఈ వివరాలున్నాయి:

గౌహతి కుర్సియాంగ్‌లలో ప్రసారక యంత్రాల శక్తిని పెంపొందించారు. కోహిమా, ఇంఫాల్‌లలో ఒక కిలోవాట్ శక్తిగల మీడియమ్ వేవ్ ప్రసారక యంత్రాలతో రేడియో కేంద్రాలేర్పాటు చేశారు. శ్రీనగరులో ప్రసారక యంత్రము శక్తిని పెంచారు. సిమ్లాలో అధికశక్తి మంతమైన మీడియమ్ వేవ్ ప్రసారక యంత్రాన్ని నెలకొల్పి తలపెట్టారు.

ఢిల్లీనుంచి షార్టువేవ్ మీటర్లపై ప్రసారాలను పెంపొందించేందుకు అధిక శక్తిమంతమైన రెండు ప్రసారక యంత్రాలను నెలకొల్పారు. మరో రెంటిని నెలకొల్పుతున్నారు.

ఆకాశవాణి విదేశ ప్రసార కార్యక్రమాలను విస్తరించేందుకు తృతీయ పథకానికి కింద ఢిల్లీ కేంద్రములో మరో అయిదు శక్తిమంతమైన షార్టువేవ్ ప్రసారక యంత్రాలను నెలకొల్పి తలపెట్టబడింది.

పైన పేర్కొన్న వాటికితోడు, మరికొన్ని అధికశక్తి మంతమైన ప్రసారక యంత్రాలను నెలకొల్పాలన్న ప్రతిపాదనలుకూడా ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

ఆకాశవాణి ద్వారా ప్రసారమవుతున్న కార్యక్రమాల సరళిలోకూడా మార్పులు చేయబడ్డాయి. చైనీయులు సాగించే దుష్ప్రచారాన్ని ఖండించడానికి ఎప్పటికప్పుడు నేటి పరిస్థితిని గురించి తాజా సమాచారాన్ని అందించడానికి ఆకాశవాణి అనేక కొత్త కొత్త కార్యక్రమాలనూ, వార్తా వాహిని కార్యక్రమాలనూ ప్రవేశపెట్టింది.

— ...

సంఘ సంస్కరణ అభిలాషుల సమావేశం

హైదరాబాద్, డిసెం 18

మ్యాథెమ్యాటిక్స్ క్వార్టర్సులో డిసెంబరు 16 తేదీ సాయంత్రం సంఘ సంస్కరణాభిలాషుల సభ జరిగింది. శ్రీ గిడుగు వెంకట సీతాపతి అధ్యక్షత వహించారు. వందేమాతరం గానముతో సభ ప్రారంభమైంది. సభకు ఉత్సాహవంతులయిన సంఘ సంస్కరణాభిలాషులు హాజరై 1964 జనవరిలో జరుగబోయే సంస్కరణాభిలాషులమహాసభ యేర్పాట్లకు సన్నాహక కమిటీని ఎన్నుకొనటం జరిగింది.

శ్రీ గిడుగు వెంకట సీతాపతిసభను ప్రారంభిస్తూ సంఘంలో వేళ్ళూనుకున్న దురాచారాలనుదుయ్యబడుతూ వాటివలన కలిగే అనర్థాలను సోదాహరణంగా వివరించారు. దేశ పురోభివృద్ధికి సంఘ సంస్కరణకు నేటియువతరము నడుంకట్టి నిల్చి, పోరాడటమే రక్షణ కర్తవ్యమన్నారు.

వర్ణ వర్గ, కులమత రహిత సమాజాన్ని సృష్టించాలని, వర్ణాంతర వివాహాలు, కట్నరహిత కల్యాణాలుసంఘ సంస్కరణోద్యమానికి సోపానాలని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నప్పటికి సంస్కరణోద్యమాన్ని సాధించటానికి వెనుకంజ వేయకూడదని అన్నారు.

ఆ తరువాత ఉత్సాహవంతులయిన యువకులు, వర్ణాంతర వివాహాలు గావించిన వారు, కట్నరహిత వివాహాలు చేసుకున్న వారు ఉపన్యసించారు. కుల సమస్య దేశాభివృద్ధికి గొడ్డలిపెట్టని, సమానతలను సృష్టించటానికి యువకులంతా సన్నద్ధులు కావాలని ఆశయాలు వల్లించటం కంటే అనుగుణమైన వాతావరణాన్ని సృష్టించటకు కృషిచేయాలనిఅన్నారు. అందుకు మనమంతా ఎట్టి త్యాగాలకయినను సిద్ధపడితే ముందు తరాలవారు సుఖిస్తారని చెప్పారు.

సామూహికంగా పాడిన జనగణమణ గానముతో సభ ముగిసింది.

— —

క్రింద పేర్కొన్న ఆంధ్రప్రదేశ్‌లో పండిన పొగాకు

4 లక్షల ఎకరాలకు పైబడిన ప్రాంతాలలో పొగాకు 300 మిలియన్ల పౌండ్లు

న్యూఢిల్లీ, డిసెం 18

ఆంధ్రప్రదేశ్‌లో 62-63 సంవత్సరమందు ఉత్పత్తి అయిన మొత్తము పొగాకు 300 28 మిలియన్ పౌండ్లనీ పొగాకు పండించే ప్రదేశం మొత్తము 40E4C0ఎకరాలనీ కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ రావు సుఖాత్ సింగ్ లోకసభలో శ్రీ మధుసూదనరావు ప్రశ్నకు జవాబిస్తూ వివరించారు.

శోభకృత్ నామ సం॥ పుష్య మాస
తిథి యు॥ 1-9
పూ. పా- వు॥ 2-29
వా. వ- 6-48 మొ: 8-25 వరకు
శాలివాహన శకము: 29-9-1885)
19-12-1968 గురువారము

"ఇలయు గిరులును శరధులు పెంగ దాకక గలుగునంత కాలంబును వెలయుచుండు శుకుని కీర్తియు నీదు యశోవిభూతి, యునుజనంబుల పినుల కుత్సవముగ.

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19 డిసెంబరు 1968

గురువారము

గోవాలో ప్రజాస్వామికము

—(o)—

గోవాలో సాధారణ ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికలలో మహారాష్ట్రవాది గోమంతక పక్షము అధిక సంఖ్యా బలమును సంపాదించినది; ఎన్నికలలో పోటీచేసిన కాంగ్రెసు పక్షము ఓడిపోయినది. మహారాష్ట్రవాది గోమంతక రాజకీయ పక్షము కాదని, తత్ప్రతినిధులు తెలుపుచున్నారు. గోవా మొదలైన ప్రాంతాలను మహారాష్ట్ర ప్రదేశ్‌లో చేర్చుట ఈ పక్షము యొక్క ముఖ్యోద్దేశము. ఈ ఉద్దేశము పూర్తియైన తర్వాత యీ గోమంతక రద్దుకాగలదని తెలియుచున్నది. ప్రస్తుతానికి మహారాష్ట్రవాది గోమంతక పక్షము ప్రజాసోషలిస్టు పార్టీతో సన్నిహిత సంబంధాలను కలిగి యున్నది. యీ పక్షము టికెటు మీద యెన్నుకోబడిన లోకసభ సభ్యులు ప్రజా సోషలిస్టు పార్టీతో కలిసి స్థానాలను ఆక్రమించినారు. అందుచేత తమ ఉద్దేశము పూర్తియైన తరువాత యీ పక్షము ప్రజా సోషలిస్టుపార్టీలో లీనముకాగలదని తోచుచున్నది.

రేపు శుక్రవారము గోవాలో నూతన ప్రభుత్వము యేర్పాటు కాగలదు. గోవా, మొదలైన సాంతాలలో మొట్టమొదటి సారి యేర్పాటు జరుగుచున్న ప్రజా స్వామిక ప్రభుత్వమును మహారాష్ట్రవాది గోమంతక పక్షము యేర్పాటు చేయుచున్నది. భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ యీ నూతన మంత్రివర్గానికి ప్రారంభోత్సవము గావించగలరు. నాలుగు నూర్ల సంవత్సరాల బుడతగీచుల నిరంకుశ పరిపాలన క్రింద, గోవా ప్రాంతాలు సర్వవిధాల చితికిపోయినవి. ఈ ప్రాంతాలలో యితర భారత దేశానికి భిన్నమైన కొన్ని ప్రత్యేక పరిస్థితులు వ్యాపించి యున్నవి. గోవా విముక్తికొరకు స్వతంత్ర భారతము పదునాలుగుసంవత్సరాలు ఓపిక పట్టవలసి వచ్చినది. ఓపిక కడపటి హద్దు దాటి పోయిన తరువాత అనివార్యముగా సైనికచర్య తీసికొనవలసి వచ్చినది. ఈ సైనిక చర్య జరిగి సుమారు రెండు సంవత్సరాలు గడచినవి. విమోచనముపొందిన రెండు సంవత్సరాలలో గోవా ప్రాంతాల యందు ప్రజాస్వామిక పరిపాలన స్థాపిత మగుచున్నది. ఈ ప్రజా స్వామికము యొక్క పునాదులను దృఢముగా నిర్మించవలసియుండును. యిందుకొరకు అవసరమైన యేర్పాటులు పూర్తిగా జరుగగలవని ఆశించు చున్నాము.

మహారాష్ట్రవాది గోమంతక పక్షము తక్షణమే ఈ ప్రాంతాలను మహారాష్ట్ర ప్రదేశ్‌లో కలిపి వేయవలెనని అఖిలపించుచున్నది. అనేక శతాబ్దాల విదేశ నిరంకుశ ప్రభుత్వము క్రింద నలిగిపోయిన ప్రాంతాలలో విమోచనము తరువాత కలుగు ఉత్సాహముయొక్క స్వరూపమును మనము చక్కగా ఊహించవచ్చును. కాని యీ ఉత్సాహ ఉద్రేకములు వాస్తవిక పరిస్థితులను విస్మరించరాదు. వాస్తవిక దృక్పథముతో ఆలోచించినప్పుడు తక్షణమే మహారాష్ట్రలో యీ ప్రాంతాలను చేర్చు విషయమై తొందరపాటు పనికిరాదని వెల్లడి కాగలదు. క్రమముగా ఈ కార్యము జరుగవలసి యుండును. కావున ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ యీ విషయములో తొందరపాటు కూడదని హెచ్చరించినారు. ఈ హెచ్చరిక గోవా నాయకులకు సరియైన దారిని చూపగలదనిఆశించుచున్నాము.

గోవా డయ్యూ డామన్ ప్రాంతాలు ప్రజాస్వామిక సాంప్రదాయాలను ఆకళించుకొని, క్రమక్రమముగా మహారాష్ట్ర ప్రదేశ్‌లో చేరుటకు అవసరమైన చర్యలను సర్వజనుల అంగీకారముతో తీసికొనవలసి యుండును. సహజముగా ఈపని జరుగుటకు కొన్ని సంవత్సరాల వ్యవధి అవసరమై యుండును. అందుచేత తక్షణమే యీపని జరుగవలెనని పట్టుదలవహించుట వివేకము కాజాలదు. కొన్ని సంవత్సరాలు ఓపిక పట్టినంత మాత్రాన కొంప మునిగిపోవునది యేమియును లేదు.

ఉద్రేకాల వలన కొన్ని సందర్భాలలో కార్యసాధనకు ప్రతిబంధకాలు కలుగగలవు. గోవా నాయకులు నూతనమంత్రివర్గము వాస్తవిక దృక్పథముతో వ్యవహరించుట అవసరము.

....

మంజీరా డాం కూలీల నిరసన ప్రదర్శనలు

సంగారెడ్డి, డిసెం 18

ఈనెల 15న మంజీరా డామ్ కంట్రాక్టు కూలీలు సుమారు వెయ్యిమంది స్త్రీ, పురుషులు సంగారెడ్డి పట్టణములో ప్రదర్శన జరిపారు. ఉదయము నుండి సాయంత్రం 6 గంటల వరకు తమతో బలవంతంగా పనిచేయిస్తున్నారనీ, అధికారులు ఎవరైనా వచ్చి తనిఖీచేసిన నాడు మాత్రము 8 గంటలే పనిచేస్తున్నారనీ, గుత్తేదారు వారానికొకసారి కూలీలకు కూలి ఇచ్చి వారిని తన గుప్పెటలో ఉంచుకొంటున్నాడని వారు పేర్కొన్నారు. (స్వ. వి.)

— —

కామారెడ్డి నాల్గవ తరగతి ఉద్యోగుల వింత చర్య

శ్రద్ధగా పనిచేయుమనినందుకు డాక్టర్‌కు వ్యతిరేకంగా ఊరేగింపు

కామారెడ్డి, డిసెం 18

నాల్గవ తరగతి ఉద్యోగులను కొందరిని కూడగట్టుకొని ప్లేగ్ యూనిటుకు చెందిన కామారెడ్డి ఆరిపుల్లా, స్థానిక మెడికల్ ఆఫీసర్ శ్రీ మహమ్మద్ అబ్దుల్ కబీర్‌కు వ్యతిరేకంగా ఒక ఊరేగింపు జరిపారు. ఈ సంఘటన స్థానిక ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

శ్రీ మహమ్మద్ అబ్దుల్ కబీర్ శ్రద్ధగా పనిచేస్తూ, ఉద్యోగధర్మాన్ని క్రమ గా నిర్వర్తించవలసిందిగా పనిచేయగలైన కొందరు క్రింది ఉద్యోగులను హెచ్చరించడమే ఈ తిరుగుబాటుకు కారణమని తెలుస్తున్నది.

శ్రీ జరిపుల్లా ఇక్కడి నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘానికి కార్యదర్శిగా ఉన్నారు.

అవినీతి నిర్మూలన: సందా వెల్లడి

"మరెన్నో చర్యలు గైకొనాల్సి ఉంది"

హైదరాబాద్, డిసెంబరు 18

దేశములో అవినీతిని అంతమొందించేందుకు కేంద్రములో అప్రమత్తతా సంఘాన్ని ఏర్పాటు చేయటమే ఈసమస్య పరిష్కారానికి మార్గము కాదనీ, ఈ సందర్భములో ఇంకా ఎన్నో చర్యలు తీసుకొనవలసి యున్నదని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా నిన్న లోకసభలో తెలియ జేశారు.

రెండు సంవత్సరాలలో అవినీతిని రూపుమాపకపోతే ప్రజారంగముతా ఉండే అర్థ్రతను కోల్పోగలనని శ్రీ నందా ఇటీవల చేసిన బహిరంగ ప్రకటనను ప్రస్తావించి అప్రమత్తతా సంఘ నియామకముతో అవినీతి పూర్తిగా తుడిచి పెట్టబడుతుందా అని శ్రీ ప్రకాశ్ వీరశాస్త్రి అన్నమాటపై శ్రీ నందా పై ప్రకటన చేశారు.

నందా అభినందన

ఈ విషయములో గౌరవ సభ్యుని ప్రస్తావనకు అభినందిస్తూ తమ బహిరంగ ప్రకటనకు కట్టుబడి ఉండగలమని సభ్యుల హర్ష ధ్వానాల మధ్య శ్రీ నందా పునరుద్ఘాటించారు.

అప్రమత్తతా సంఘ నియామకముతో అవినీతి దాని దారిన అదిపోతుందని తాము భావించడము లేదంటూ ఈసందర్భములో మరికొన్ని చర్యలు గైకొనబడినదనీ ఇంకా ఎన్నో కట్టుదిట్టమైన ఏర్పాట్లు ముదు జరుగవలసి యున్నవని పేర్కొంటూ సమస్యను ఎదుర్కోడానికి హోంమంత్రి శ్రీ నందా సభ్యుల సంపూర్ణ సహకారాన్ని అభ్యర్థించారు.

సంతానం కమిటీ నివేదిక

అవినీతినిర్మూలనను గురించి సంతానము కమిటీ నివేదికపై అంతకు పూర్వం శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రశ్నకొకదానికి స్టేట్ మంత్రి శ్రీ హాజార్నవీస్ సమాధానమిస్తూ యీ కమిటీ సమర్పించనున్న మరికొన్ని సిఫారసుల కొరకు ప్రభుత్వం ఎదురుచూస్తున్నదని తెలియజేశారు.

అవినీతి పెరుగుదల

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు సమాధానము చెబుతూ పరిపాలనా యంత్రాంగములో అవినీతి చాలా పెద్ద ఎత్తున పెరిగినమాట వాస్తవమేనని అంగీకరిస్తూ అందుకొరకే అప్రమత్తతా సంఘ నియామకం జరిగిందన్నారు.

పరిపాలనా యంత్రాంగంలో ఉన్న వాళ్ళందర్నీ స్వచ్ఛందంగా నిజాయతీపరులుగా తీర్చి దిద్దటము సాధ్యమవుతుందని తాము భావించడములేదనీ, అందుకనే అవినీతి నిర్మూలనకు గట్టి చర్యలు తీసుకొనటము మాత్రము అవసరమని భావిస్తున్నామనీ దేశీయాంగమంత్రి శ్రీ నందా పేర్కొన్నారు.

— —

కరీంనగరు జిల్లాలో కెనెడీ స్మారక గ్రంథాలయం

కరీంనగరు, డిసెం 18

కరీంనగరం జిల్లా లక్ష్మీదేవి పల్లి గ్రామయువజనులు ఈనెల 10న సమావేశమై కెనెడీ జ్ఞాపకార్థం ఒక గ్రంథాలయము స్థాపించారు. గ్రంథాలయం వైపునుండి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుటకై నిశ్చయించారు. గ్రంథాలయాభివృద్ధికై చర్చలు జరిపారు.

జిల్లా గ్రంథాలయ సంఘ సహాయ కార్యదర్శి శ్రీ యం. వి. నర్సింహారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సూత్రముగా ఈ క్రింది కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నికైంది.

అధ్యక్షులు: కె. నారాయణ్ రెడ్డి, ఉపాధ్యక్షులు: కె. ప్రతాపరెడ్డి. ప్రధానకార్యదర్శి: కె. మల్లారెడ్డి. సహాయకార్యదర్శి: కె. వీరారెడ్డి. కోశాధికారి: వి. బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులు: శ్రీ కె. మోహన్ రెడ్డి శ్రీ బాలరాజు శ్రీ వి. నారాయణ్ రెడ్డి శ్రీ యస్. గిరుపతి రెడ్డి శ్రీ యస్. గోవర్ధన్ రెడ్డి.

....

రాజంపేటలో దొంగతనం

రూ. 5 వేల ఆస్తి చోరీ

(గోలకొండ పత్రిక విలేఖరి)

కామారెడ్డి, డిసెం 18

కామారెడ్డి ప్రాంతములో దొంగతనాలు రోజు రోజుకు పెరుగుచున్నవి. ఇక్కడికి ఐదుమైళ్ళ దూరములోనున్న రాజంపేట గ్రామములో ఈనెల 11వ తేదీ రాత్రి చిలరాజయ్య అను వ్యాపారి ఇంటిలో దొంగలుపడి ఐదువేల రూపాయల విలువచేసే వెండి, బంగారు నగలు ఎత్తుకు పోయారు. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

చేర్యాల ప్రాంతంలో పంటల నష్టం

తఖావి ఋణాల వసూలు వాయిదాకు రైతుల విజ్ఞప్తి

చేర్యాల, డిసెం 18

ఈ నెల 12న చేర్యాల మండల కాంగ్రెసు సమావేశమై ఈ దిగువ తీర్మానమును చేయనైనది. సమావేశానికి శ్రీ కొంపెల్లి వెంటయ్య అధ్యక్షత వహించారు.

ఈ సంవత్సరము అనగా 1963-64 మెట్ట మాగాణిపైరులు అతివృష్టి అనావృష్టి వలన, చేర్యాల బ్లాకు ప్రాంతములో చాలవరకు దెబ్బతినినవి. వర్షములు సరిగలేక రబ్బి మరియు తాలిపైరులు సరిగా పండే సూచనలు కన్పించుటలేదు.

ప్రస్తుత రైతులు ఆర్థికముగా, చాల దెబ్బతిని యున్నారు. ఇట్టి పరిస్థితిలో ప్రభుత్వవారు సహాయమునకు బదులు ప్రత్యేక సిబ్బందిని నియమించి పాతబకాయలు చెల్లించవలసినదిగా రైతులను ఇబ్బంది పెట్టుచున్నారు.

పై పరిస్థితిని దృష్టియందు చుకొని తాత్కాలికముగా తకావిరుణముల వసూలువచ్చే సంవత్సరమువరకు ఆపుదలచేయగలందులకు వరంగల్ జిల్లా కలెక్టరుగారిని కోరుచు తీర్మానించారు.

ఈ తీర్మానమును వరంగల్ జిల్లా కలెక్టరుకు త్వరలో అందజేసేందుకు శ్రీ నర గోపాల్ రెడ్డి చేర్యాల బ్లాకు ప్రెసిడెంటుకు బాధ్యతను అప్పగించారు.

ఆఫ్రో - ఆసియా సమావేశం

ఏర్పాటును ఇండియా భగ్నం చేస్తున్నదని భుట్టో ఆరోపణ

కరాచీ, డిసెం 18

వివిధ ప్రయోజనకర కారణాల దృష్ట్యా పాకిస్తాన్ కోరుకున్న ఆఫ్రో ఆసియా- ఆఫ్రికా సమావేశ ఏర్పాటును విచ్ఛిత్తి చేయడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నిన్న ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

అట్టి సమావేశాన్ని ఇండియాకు వ్యతిరేకంగా ఒక వేదికగా వాడుకోవడానికి పాకిస్తాన్ ఉద్దేశించడం లేదని ఆయన పేర్కొన్నారు.

"అదే పాకిస్తాన్ ఉద్దేశ్యమేఅయితే అలాంటి పనికి ఇతర వేదికలు చాలా ఉన్నాయి" అన్నారాయన.

అట్టి సమావేశం ఏర్పాటుకు సిరియా, చైనా, ఇండోనేషియా మరియు బహుశా బర్మా కూడా అనుకూలంగా ఉన్నాయని భుట్టో పేర్కొన్నాడు.

— —

రొడీషియా సమాఖ్య రద్దుకు ఆమోదం

లండన్, డిసెం 18

రొడీషియా, న్యాసాలాండ్ సమాఖ్యను డిసెంబరు 31వ తేదీన రద్దు చేయడానికి బ్రిటిష్ పార్లమెంటు గత రాత్రి తుది నిర్ణయం తీసికొన్నది

— ...

జనవరి ఆఖరులో ఆఫ్రికాలో ఉథాంట్ పర్యటన

ఐక్యరాజ్యసమితి, డిసెం 18

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ జనవరి నెలాఖరులో ఆఫ్రికాలో అధికార పర్యటన జరుపగలదని ప్రకటితమైనది.

మొరాక్కో, అల్జీరియా, ట్యునీషియా, లిబియా, ఘనా, గినియాలలో కూడా ఆయన పర్యటిస్తారు.

పోర్చుగల్ కాలనీలో ఆయన అంగోలా, మొజిమ్బిక్‌లో పర్యటించవలసినదిగా పోర్చుగల్ విదేశాంగ మంత్రి అల్బెర్టోఫాకో ఇచ్చిన ఆహ్వానాన్ని ఆమోదించే విషయమై ఉథాంట్ ఇంకా నిర్ణయం తీసికొనలేదు.

భద్రతామండలి విస్తరణకు జనరల్ అసెంబ్లీ ఆమోదం

అమెరికా, బ్రిటన్, సోవియట్ యూనియన్‌ల వక్ర వైఖరి

ఐక్యరాజ్య సమితి, డిసెం 18

భద్రతామండలి సభ్యత్వాన్ని 15కు, ఆర్థిక సాంఘిక వ్యవహారాల మండలి సభ్యత్వాన్ని 27కు విస్తరించడానికి నీలుగా ఐక్యరాజ్య సమితి ప్రణాళికను సవరించాలన్న తీర్మానాలను జనరల్ అసెంబ్లీ పెద్ద మెజారిటీతో ఆమోదించింది.

సమితి ప్రణాళికకు సవరణలోరేఈ తీర్మానాల అమలుకుగాను ఐదుగురు శాశ్వత సభ్యులతో సహా సమితి సభ్య దేశాలలో మూడిట రెండు వంతులు ధృవపరచవలసి ఉంటుంది.

నిన్న ఒకేసారి వోటింగ్‌కు అమెరికా బ్రిటన్ హాజరుకాకపోగా, ఆ తీర్మానాలకు వ్యతిరేకంగా సోవియటు యూనియన్, ఫ్రాన్స్ వోటు చేశాయి.

భద్రతామండలి విస్తరణకు అనుకూలముగా కుమి గిటాంగ్ చైనా వోటు చేసింది కానీ, ఆర్థిక సాంఘిక వ్యవహారాల మండలి విస్తరణ వోటింగుకు హాజరుకాలేదు.

సమితిలో పెకింగ్‌కు స్థానంకల్పించే వరకూ ప్రణాళికకు సవరణ చేయరాదన్న తన వైఖరిని సోవియట్ యూనియన్ ఆద్యంతము నిలుపుకుంది.

వోటింగ్ తర్వాత, అందరికీ ఆమోదయోగ్యంగా ఒక పరిష్కారాన్ని కనుగొనే నిమిత్త వివిధ పార్టీలతో శ్రీ ఫెథరెన్‌కో సంప్రదింపులు జరిపారు.

ఈ చర్చ సందర్భంలో పెకింగు వైఖరిపై సోవియట్ యూనియన్ మరియు అల్బేనియా ప్రతినిధులు సంఘర్షించుకున్నారు.

ఈ పై రెండు తీర్మానాలకు అనుకూలముగా అల్బేనియా వోటుచేసింది. సమితి సంస్థల విస్తరణకు పెకింగ్ వ్యతిరేకాదనీ, సోవియట్ యూనియన్ వాస్తవాలను వికృతంగా చిత్రిస్తుందని అల్బేనియా దూషించింది.

అల్బేనియా ప్రతినిధివాదనను శ్రీ ఫెథరెన్‌కో విమర్శిస్తూ, తమ వైఖరిని బలపరిచే సాక్ష్యాల పత్రాలు తనవద్ద ఉన్నాయనీ అన్నారు.

సమితి ప్రణాళికకు సవరణలేవడానికి పెకింగ్ ప్రాతినిధ్యం ఉండాలన్న సమస్యను లంకెపెట్టరాదని ఇండియా ఇండోనేషియా, ఐక్యఅరబ్ రిపబ్లికు ప్రతినిధులు అసెంబ్లీలో చెప్పారు.

మంత్రుల పర్యటనలు

రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి డిసెంబరు 24వ తేదీన కారులో మరిపెడ వెళ్తారు. ఆతర్వాత గుండేపూడి. బరహంపూర్, తనంచెర్ల గ్రామాలను సందర్శించి చెల్లంచెర్లలో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. 25వ తేదీన మాలైడ్, కొత్తపల్లి, దాట్ల, నరిసిములు పేటలనుసందర్శించి,పైపూరులో బహిరంగసభలో ఉపన్యసిస్తారు. ఆమర్నాడు రాజోలు, బలపాలను సందర్శించి, గుండ్రాతి మడుగులో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. 27వ తేదీన మోదుగులగూడెం, తాడ్ల సంకేస, పంపల్లి, సిరోలి, తోడేళ్ళగూడెంలను సందర్శిస్తారు. 28వ తేదీన కోలపూర్, అప్పరాజుపల్లి గ్రామాలను సందర్శించి, కమలాపల్లిలో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

ఆ తర్వాత వీరు జామ్లపల్లికి బయలుదేరి వెళ్తారు.

ప్రణాళికా సంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎం. చెన్నారెడ్డి డిసెంబరు 21వ తేదీన విజయవాడకు బయలుదేరి వెళ్తారు. మర్నాడు మేడపాడు,మారుపేరు, తాడేపల్లిగూడెంలకు వెళ్తారు. తాడేపల్లిగూడెంలో ఆ సాయంకాలం రాష్ట్రవిదాసమావేశంలోపాల్గొంటారు

డిసెంబరు 23న వీరు గుంట్లపల్లి వెళ్ళి అక్కడ కొల్లవంతెనకు శంకుస్థాపన చేస్తారు. తర్వాత వీరు రాజమండ్రి వెళ్ళి అక్కడ తూర్పు గోదావరి ఎలిమెంటరీ ఉపాధ్యాయులసమావేశాన్ని ప్రారంభిస్తారు. ఆ సాయంకాలము భోపాలపట్నం వంతెనకు శంకుస్థాపన చేసి పెద్దాపురం సమితి కార్యాలయం భవనాలకు ప్రారంభోత్సవం చేస్తారు.

డిసెంబరు 24వ తేదీన తుని వెళ్ళి పాయకరావుపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేస్తారు. తర్వాత పోలవరం దూరులో సమితికార్యాలయం భవనాన్ని ప్రారంభిస్తారు. తిరిగి వీరు 25వ తేదీ నాటికి రాజధాని చేరుకుంటారు.

ఎం. బి. బి. ఎస్., బి. డి. ఎస్. ఫలితాలు

హైదరాబాద్, డిసెం 18

1968 నవంబరులో జరిగిన ఎం. బి. బి. ఎస్. 1, 2, ఫయినల్ మరియు బి. డి. ఎస్. 1, 2 ఫైనల్ మరియు ఫయినల్ పరీక్షా ఫలితాలు:

ఎం. బి. బి. ఎస్. 1

ఈ క్రింది వారు ప్యాసయ్యారు:

2 12 17 33 36 39 44 45 47 48 52 54 55 61 80 83 91 92 96 101 12 14 22 24 26 37 39 42 45 56 59 62.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేసుకున్నారు:

1 3 5 6 7 13 14 15 16 21 25 26 27 28 29 30 31 34 35 37 40 41 42 43 51 53 56 59 63 64 65 66 67 72 73 74 75 76 77 78 85 88 95 97 103 7 8 9 13 16 17 18 19 20 21 28 30 31 32 33 34 43 51 52 53 54 58 61 65 66 67 68 71 72

ఈ క్రింది వారు అనాటమీలోనే ప్యాసు అయ్యారు:

57 115 25 48 69.

ఈ క్రింది వారు ఫిజియోలాజీలోనే ప్యాసు అయ్యారు:

9 10 11 18 32 46 50 58 60 71 87 89 99 100 2 4 5 11 23 38 46 50 60.

ఎం. బి. బి ఎస్. 2

ఈ క్రిందివారు ప్యాసు అయ్యారు:

178 79 84 96 202 12 23 33 35 37 43 44 45 50 51 52 53 55 58 59 62 63 64 66 75 76 80 81 85 86 87 89 90 91.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేసుకున్నారు:

174 75 76 77 81 85 90 91 98 99 203 4 5 6 19 20 24 25 27 28 29 30 32 40 48 49 61 68 72 73 83 88 93.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేసుకున్నారు:

12 13 14 15 16.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తి చేసుకున్నారు:

29 30 31 32 35 36 37 38 39 40 41.

ఈ క్రింది నెంబర్లకు ఎదురుగా సూచించబడిన గ్రూపులలోనే ప్యాసయ్యారు:

రోల్ నెం.	గ్రూపులు
180	2
182	2. 3 4.
183	1. 2. 4.
187	1. 2. 4.
189	2. 3. 4.
193	3.
194	2. 3. 4.
197	3.
200	2. 3. 4.
201	3. 4.
208	1. 2. 4.
209	2. 3. 4.
211	3. 4.
213	3. 4.
214	1. 2. 3.
215	2. 3.
216	2. 3.
217	3. 4.
218	1. 2. 3.
221	3.
222	2. 3.
226	4.
231	4.
234	1. 2. 4.
236	1. 2.
238	2. 3 4.
241	3.
246	1. 3.
247	1.
254	1. 3. 4.
256	2. 3. 4.
257	4.
265	2.
267	2. 3. 4
270	1. 2. 4.
271	2.
274	1. 2
278	1. 2.
279	3. 4.
284	2. 3. 4
292	1. 2. 3.
295	2. 3.
296	2. 3. 4.

గ్రూపు 1 మెటీరియా, మెడికా, ఫార్మాసోలాజీ.
గ్రూపు 2 పాథోలాజీ, బ్యాక్టీరియోలాజీ.
గ్రూపు 3 ఫారెన్‌సిక్ మెడిసన్
గ్రూపు 4 సోషియల్ మెడిసన్, పబ్లిక్ హెల్త్.

యం. బి. బి. ఎస్. (ఫైనల్)

299 300 301 303 306 309 310 311 312 314 315 316 327 338 343 345 352 356 358 362 363 365 370 372 373 374 386 387 388 391 392.

ఈ క్రిందివారు పరీక్ష పూర్తిచేసుకున్నారు:

297 298 313 317 318 319 320 322 323 324 325 326 333 334 35[illegible] 353 355 360 361 36[illegible] 366 367 378 379 38[illegible] 383 384 385.

ఈ క్రింది నెంబర్లకు ఎదురుగా సూచించబడిన గ్రూపులలోనే ప్యాసయ్యారు:

రోల్ నెం.	గ్రూపులు
302	2. 3. 4.
304	2. 3.
307	1. 3. 4.
308	1. 3. 4.
321	1. 3. 4.
328	1. 4.
329	3. 4.
330	4.
331	1. 2. 4.
332	1. 3. 4.
336	4
337	1. 3.
339	3. 4.
341	1. 2. 3.
342	1. 3. 4.
344	1.
347	1 2. 3.
